# బిఎస్ఎన్ఎల్‌లో సంస్థాగత మార్పులపై డెలాయిట్ కంపెనీ సూచనలు

బిఎస్ఎన్ఎల్‌లో ఎంటర్‌ప్రైజ్ రిసోర్సు ప్లానింగ్ (ఇఆర్‌పి) అమలు కాబోతున్న దృష్ట్యానూ, మరియు ఉద్యోగుల సంఖ్యనూ, ఆపరేషనల్ విభాగాలు ఎలా వుండాలో తగిన సూచనలు ఇచ్చేందుకు డెలాయిట్ కంపెనీని బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు నియమించింది. కార్పొరేటు ఆఫీసు 18.7.2014న ఈ సూచనలను అందరు సిజిఎంలకు పంపిస్తూ 12-13 ఆగస్టు 2014 తేదీలలో ఢిల్లీలో జరుగబోయే హెడ్ ఆఫ్ సర్కిళ్ల మీటింగులో ఈ సూచనలపై స్పందించాల్సిందిగా కోరింది.

**డెలాయిట్ కంపెనీ ఏఏ సూచనలు చేసిందో చూద్దాం**

1) ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్‌లో వున్న జిల్లా కేంద్రాలను తగ్గించి ఏరియా ఆఫీసులు ఏర్పాటుచేయాలి. ఈ ఏరియా ఆఫీసులు అమ్మకాలు మరియు వినియోగదారులకు అందించే సర్వీసుల నాణ్యత పై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలి. ప్రస్తుతం టెలికం రంగంలోని పోటీ వాతావరణంలో నిరంతరం అమ్మకాలు, మార్కెటింగ్, వినియోగదారుల్ని ఆకర్షించడానికి ప్రయత్నం.

2) ప్రస్తుతం 300లకు పైగా వున్న ఎస్ఎస్ఏలను 167కు తగ్గించాలి. కొన్ని ఎస్ఎస్ఏలలో కేవలం 15000 కంటే తక్కువ లాండ్ లైన్ కనెక్షన్లు వున్నాయి. ఆయా జిల్లాలలో వున్న ఉద్యోగుల ఖర్చుతో పోలిస్తే ఆదాయాలు అంతంతమాత్రమే కనుక బిఎస్ఎన్ఎల్ ఎస్ఎస్ఏలను 167కు తగ్గించాలి.

3) సాంకేతిక అంశాలైన ట్రాన్స్‌మిషను, నెట్‌వర్క్ ప్లానింగ్ లాంటివి సర్కిల్ ఆఫీసు నుండి నిర్వహించాలి.

4) ఇ.ఆర్.పి. అమలుకంటే ముందు కూడా, హెచ్ఆర్, జీతభత్యాలు సర్కిల్ నుండే నిర్వహించాలి. ఏర్పాటు చేయబోయే ఏరియా ఆఫీసులలో మొబైల్ మరియు ల్యాండ్‌లైన్ నెట్‌వర్కుల నిర్వహణ, రిపేర్లు మరియు వినియోగదారుల సర్వీసుల నాణ్యతలను పర్యవేక్షించాలి.

5) సేల్స్, మార్కెటింగ్, వినియోగదారుల సర్వీసుల నాణ్యత, మరియు ఇన్ఫర్మేషను టెక్నాలజీ విభాగాలలో ప్రతిభ వుండే 8000 మందిని సేల్స్ అధికారులను నియమించుకోవాలి. 1300 మంది మార్కెటింగ్‌లో నియమించాలి. సర్వీసుల నాణ్యత కోసం 4000 మంది అధికారులను నియమించాలి. వీరిని ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించాలి.

6) బిఎస్ఎన్ఎల్‌లో సాంకేతిక అధికారులు మరియు ఆర్థికశాఖ అధికారులు మాత్రమే వున్నారుగానీ సేల్స్, మార్కెటింగ్, వినియోగదారునికి సర్వీసుల పర్యవేక్షణ చూసే విషయంలో బిఎస్ఎన్ఎల్‌లో లోటు వుంది. ఇందుకోసం ఎన్‌టిపిసి, ఇఐఎల్ లాంటి సంస్థలలోలాగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకోవాలి. వీరికి పనికి తగిన వేతనం పైననే నియమించుకోవాలి.

7) జెటిఓ, ఎస్‌డిఇ మరియు ఏజిఎం లాంటి క్యాడర్లనన్నింటినీ ఒకే ఆపరేషనల్ బ్యాండుగా పరిగణించి పోస్టులు లభ్యత మరియు ఖాళీలతో సంబంధం లేకుండా వారికి సర్వీసులలో ప్రమోషన్లు ఇవ్వాలి.

8) మేనేజ్‌మెంటు ట్రైనీలను పై స్థాయి అధికారులను నియమిస్తూ, వారి ప్రమోషన్లు, సర్వీసుల విషయంలో మరింత క్లారిటీ వుండాలి.

9) ఆపరేషన్ మరియు నిర్వహణ విభాగాలను ఔట్‌సోర్సు చేయండి. ఔట్‌సోర్సు చేసిన తర్వాత వాటి పర్యవేక్షణను టెరిటోరియల్ సర్కిల్స్ నిర్వహించాలి.

10) క్వాలిటీ అస్యూరెన్స్ మరియు ఇన్‌స్పెక్షన్ సర్కిళ్లను కలిపి వేయాలి.

11) ప్రస్తుతం వున్న ట్రైనింగ్ సెంటర్లని కొనసాగిస్తూనే వాణిజ్యపరంగా తీర్చిదిద్దాలి.

12) ఎన్ఎటిఎఫ్ఎమ్‌ను టెక్నికల్ సెంటర్లతో విలీనం చేయాలి.

13) ప్రత్యేక పని పూర్తిచేయడానికి ఏర్పాటైన ఎన్‌సిఎన్‌జిఎన్, బ్రాడ్‌బ్యాండ్ ఎన్‌డబ్ల్యులను పని పూర్తి కాగానే రద్దు చేయాలి.

14) టెలికం ఫ్యాక్టరీలలోని అన్ని పోస్టులను సూపర్ న్యూమరరీగా ప్రకటించాలి. సూపర్ న్యూమరరీ అంటే ప్రస్తుత ఉద్యోగి రిటైరయ్యే వరకు లేదా చనిపోయేవరకు మాత్రమే ఆ పోస్టు కొనసాగుతాయి. ఆ తర్వాత ఆ పోస్టు రద్దయిపోతుంది.

15) సెంట్రల్ టెలికం స్టోర్సుని పశ్చిమ బెంగాల్ సర్కిల్‌లో విలీనం చేయాలి.

16) టెలికం రంగంలోని ఇతర కంపెనీలు కేవలం 5-10% ఉద్యోగులతోనే తమ కంపెనీలను నడుపుతున్నారు. ఈ విధానాన్ని బిఎస్ఎన్ఎల్‌లో అమలుచేయాలి.

17) ఆర్థిక పునరుజ్జీవం కొరకు ఉద్యోగుల జీతభత్యాల కోసం ప్రభుత్వ సహాయం పొందాలి.

18) ఆపరేషన్ మరియు నిర్వహణను నెట్‌వర్కులో ఔట్‌సోర్సు చేయాలి. అలాగే ఇఆర్‌పి పూర్తిగా అమలుచేయాలి. ఇవి రెండూ అమలయ్యేదాకా హెచ్ఆర్, ఫైనాన్సు, అడ్మిన్ లాంటి వాటికి అంతర్గత నాణ్యతా ప్రమాణాలు ఉన్న ఉద్యోగ లభ్యత ఆధారంగా నిర్ధారించుకోవాలి. మార్కెట్‌లో వున్న నాణ్యతా ప్రమాణాలను ఇందుకోసం అమలుచేయాలి.

19) సంస్థలో వున్న అదనపు ఉద్యోగాల సంఖ్యను అంతర్గత ప్రమాణాలు మరియు మార్కెట్ ట్రెండు ఆధారంగా గుర్తించి వారి జీతభత్యాలలో 50% ప్రభుత్వం నుండి అదనపు నిధులు పొందాలి.

20) 2012-13 సంవత్సరంలో బిఎస్ఎన్ఎల్ ఆదాయంలో 51% ఉద్యోగుల జీతభత్యాల పైననే ఖర్చవుతోంది. కాగా ఇతర టెలికం కంపెనీలలో ఇది కేవలం 4% మాత్రమే వుంది. పోటీ ప్రపంచంలో ఇంత ఖర్చు ఉద్యోగులపై పెట్టడం లాభదాయం కాదు.

21) కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్‌లను నిర్ధారించి అందుకోసం పెర్ఫార్మెన్స్ మేనేజ్‌మెంటు విధానాన్ని అమలుచేసి నిర్దేశిత ప్రమాణాల కంటే ఎక్కువ సాధించిన ఉద్యోగులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ విధానం ఎన్‌టిపిసి, ఎల్ఓసిఎల్, గెయిల్, ఓఎన్‌జీసీలలో అమలులో వుంది.

22) ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో మొత్తం ప్రస్తుతం 21 ఎస్ఎస్ఏలు 2,75,045 కి॥మీ॥ల ప్రాంతంలో వున్నాయి. వీటిని 11 ఎస్ఎస్ఏలకు కుదించాలి.

40,000 ల్యాండ్‌లైన్ కనెక్షన్లు ఒక ఎస్ఎస్ఏ ఏర్పాటుకు ప్రాతిపదికగా తీసుకోవాలి.

23) దేశవ్యాప్తంగా వున్న 329 ఎస్ఎస్ఏలను 167కు కుదించాలి.

24) ఏరియా ఆఫీసులో ఏరియా హెడ్‌గా పిజిఎమ్ వుంటారు.

పిజిఎమ్ - సిఎఫ్ఎ హెడ్ - సిఎమ్ హెడ్ - ఏరియా సేల్స్ మేనేజర్ -
ఏరియా సిఎస్ఓ - హెచ్ఆర్ సెటప్ - ఫైనాన్స్ సెటప్

25) ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో హైదరాబాదు మరియు విజయవాడలలో ఏరియా ఆఫీసులో ఏర్పాటుచేయాలి.

26) నిజామాబాదు, వరంగల్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్ ఎస్ఎస్ఏలను రద్దుచేసి హైదరాబాద్ ఎస్ఎస్ఏలో విలీనం చేయాలి.

27) ఖమ్మం ఎస్ఎస్ఏను, విజయవాడలో విలీనం చేయాలి.

28) నల్గొండ ఎస్ఎస్ఏను గుంటూరులో విలీనం చేయాలి.

29) శ్రీకాకుళం మరియు విజయనగరం ఎస్ఎస్ఏలను విశాఖపట్నంలో విలీనం చేయాలి.

30) కడప ఎస్ఎస్ఏను చిత్తూరులో విలీనం చేయాలి.

31) ఇతర టెలికం సర్వీసుల రంగంలో నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల అవసరం లేదు.

32) 6500 కనెక్షన్లకు ఒక ఎగ్జిక్యూటివ్ ఉద్యోగి, ప్రతి 15000 కనెక్షన్ల సేల్స్‌కు, 1,50,000 కనెక్షన్ల మార్కెటింగ్‌కు, 30,000 కనెక్షన్ల వినియోగదారుల సర్వీసు ఇవ్వడానికి ఒక్కొక్క ఎగ్జిక్యూటివ్, నెట్‌వర్క్ మరియు ఓ&ఎమ్ నిర్వహణలో 31,250 కనెక్షన్లకు ఒక ఎగ్జిక్యూటివ్ సేల్స్, మార్కెటింగు, సిఎస్‌డిలలో 7 శాతానికి ఫైనాన్సు అధికారి. పై వాటిలో 3% హెచ్‌ఆర్, మరియు అడ్మిన్ అధికారులు ఉండాలి.

33) సివిల్, ఎలక్ట్రికల్, ఆర్కిటెక్చర్ విభాగాలు మార్కెట్‌లో లేవు కనుక బిఎస్ఎన్ఎల్‌లో అవసరం లేదు.

34) టి.ఎం., టి.టి.ఎలకు కేరళ సర్కిల్‌లోలాగా ల్యాండ్‌లైన్ల నిర్వహణ పనివిధానాన్ని అమలుచేయాలి. మిగతా అందరూ నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులను సూపర్ న్యూమరరీగా ప్రకటించాలి.

35) టిఎమ్/ఆర్ఎమ్‌లు ఏరియా ఆఫీసులో 409 కనెక్షన్లకు ఒకరు, టిటిఏలలో 2991 ల్యాండ్‌లైన్ కనెక్షన్లకు ఒకరు.

36) నాణ్యతా ఉద్యోగుల నియామకం సేల్స్, మార్కెటింగ్, ఐటి, విభాగాలలో డిజిఎం ఆపై స్థాయిలో ఎంబిఎ మరియు పిజి డిబిఎమ్ చదివినవారిని నియమించాలి. జెటిఓ/ఎజిఎమ్/ఎస్‌డిఇ క్యాడర్లలో బి.టెక్ మరియు సేల్స్ విభాగాలలో చదివినవారిని నియమించాలి.

37) ఫుల్‌టైమ్ కాంట్రాక్టు ఉద్యోగులను నియమించుకోవాలి.

38) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సర్కిల్‌లో 21,72,906 ల్యాండ్ కనెక్షన్లు, 60,67,649 మొబైల్స్ వున్నాయి. ప్రస్తుతం 4127 ఎగ్జిక్యూటివ్‌లు వున్నారు కానీ 3129 మంది సరిపోతారు.

39) దేశవ్యాప్తంగా 2,40,14,251 ల్యాండ్‌లైన్లు, 9,65,05,650 మొబైల్స్ వున్నాయి. వీటి నిర్వహణకు 42,512 మంది ఎగ్జిక్యూటివ్‌లు వున్నారు. కానీ 44,225 మంది అవసరం.

40) ఎ.పి. సర్కిల్ ఆఫీసులో టి.ఎం.లు ఐదుగురు, సీనియర్ టిఓఎ-60, ఆర్ఎమ్ - 151, టిటిఎ - 21, ఇతరులు 284- మొత్తం 521 ఉద్యోగులు కావాలి.

41) ప్రాజెక్టు సర్కిళ్లలో మొత్తం 1221 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 2165 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లు వున్నారు. ప్రైవేటు టెలికం కంపెనీలలో ప్రాజెక్టులు ఔట్‌సోర్స్ చేయడమే వుంది.

డెలాయిట్ కంపెనీ చేసిన సిఫార్సులపై విస్తృత చర్చ జరపాల్సి వుంది.

***డెలాయిట్ కంపెనీ సిఫార్సులపై బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ స్పందన***

బిఎస్ఎన్ఎల్ పునర్వ్యవస్థీకరణ కోసం డెలాయిట్ కంపెనీ ఇచ్చిన నివేదికపై 12-13 ఆగస్టు 2014 తేదీలలో హెడ్ ఆఫ్ సర్కిళ్ల మీటింగులో చర్చ జరగాల్సి వుంది. డెలాయిట్ సిఫార్సులలో ప్రధానమైనవి బిఎస్ఎన్ఎల్‌లోని ఫీల్డు యూనిట్లను పునర్విభజించడం, ఉద్యోగుల సంఖ్యను భారీగా తగ్గించడం మరియు ఆపరేషను మరియు మెయిన్‌టెనెన్స్ విభాగాలను ఔట్‌సోర్సు చేయడం. ఈ సిఫార్సుల ప్రకారం బిఎస్ఎన్ఎల్‌లోని 327 ఎస్ఎస్ఏలను 167 ఎస్ఎస్ఏలుగా తగ్గించి వాటిని ఏరియా ఆఫీసుల అజమాయిషీలో వుంచి సేల్స్, మార్కెటింగ్, వినియోగదారుల సర్వీసుల పై దృష్టి పెట్టాలని సిఫార్సు చేశారు. అంతేకాకుండా మొబైల్, లాండ్‌లైన్ సర్వీసులను కాంట్రాక్టులకు ఔట్‌సోర్స్ చేసి వాటిపై పర్యవేక్షణ చేయాలి. ఈ విధంగా బిఎస్ఎన్ఎల్‌లోని మొత్తం సాంకేతిక విభాగాలన్నింటినీ ఔట్‌సోర్సు చేయాలని డెలాయిట్ నివేదించింది. ట్రాన్స్‌మిషన్, నెటవర్క్ ప్లానింగ్ విభాగాలను సర్కిల్ ఆఫీసు నుండి నిర్వహించాలనీ, ఇఆర్‌పి అమలు తర్వాత హెచ్‌ఆర్ మరియు ఫైనాన్సు విభాగాలను సర్కిల్ ఆఫీసు నిర్వహించాలనీ సిఫార్సు చేశారు.

సేల్స్ మార్కెటింగ్, వినియోగదారుల సర్వీసుల కోసం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి 13,300 అధికారులను నియమించుకోవాలనీ, వీరిలో మెజారిటీ శాతం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు కాకుండా, కాంట్రాక్టు విధానంలో నియమించుకోవాలనీ సూచించారు. ఈ రకంగా బిఎస్ఎన్ఎల్‌లో రెండు రకాలైన ఉద్యోగులు అంటే బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, కాంట్రాక్టు పై నియమించబడ్డ ఉద్యోగులు వుంటారు. నాన్ టెరిటోరియల్ సర్కిళ్లను రద్దుచేయాలని కూడా డెలాయిట్ సిఫార్సులలో వుంది.

పైగా ఈ నివేదిక ప్రకారం నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులలో అత్యధికులు సర్‌ప్లస్‌గా ప్రకటించారు. ఇఆర్‌పి అమలు పూర్తిగా కాకున్నా ఈ సిఫార్సు చేయడం దారుణం. ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పరిస్థితి చూస్తే ఇఆర్‌పి అమలు కాకపోయినా ప్రస్తుతం సర్కిల్‌లోని 20,775 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌ఎలలో కేవలం 5889 మంది, సర్కిల్ ఆఫీసులో ప్రస్తుతం వున్న 521 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లలో 118 మంది సరిపోతారు. మిగతా 15,289 నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు సూపర్‌న్యూమరరీ పోస్టులలో కొనసాగేలా శిక్ష వేశారు. ఇఆర్‌పి అమలైతే మిగతా నాన్ ఎగ్జిక్యూటివ్‌లను కూడా సర్‌ప్లస్‌గా ప్రకటిస్తారు.

ఈ రకంగా నాన్ ఎగ్జిక్యూటివ్‌ల భద్రత పైన తీవ్రమైన దాడిగా డెలాయిట్ సిఫార్సులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆపరేషన్ మరియు మెయిన్‌టెనెన్స్ విభాగాలను ఔట్‌సోర్సు చేయడం, మరియు హెచ్‌ఆర్, ఫైనాన్సు విభాగాలను ఎస్ఎస్ఏల నుండి సర్కిల్ ఆఫీసుకు తరలించాలన్న సిఫార్సును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రెండు మూడు ఎస్ఎస్ఏలను విలీనం చేస్తే ఆయా ఎస్ఎస్ఏలలో వున్న ఉద్యోగుల సీనియారిటీ మరియు బదిలీలు ఎలా వుంటాయన్న విషయంపై ఎలాంటి క్లారిటీ లేదు. కాంట్రాక్టు విధానంలో ఉద్యోగులను నియమించుకోవాలనడం యూనియన్ల బలాన్ని దెబ్బకొట్టడమే.

కనుక డెలాయిట్ సిఫార్సులను ఉద్యోగ వ్యతిరేక సిఫార్సులుగా భావిస్తూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ సిఫార్సులను అమలు చేయాలని మేనేజ్‌మెంటు భావించిన పక్షంలో పూర్తి శక్తితో వీటి అమలును అడ్డుకుంటామనీ, తీవ్రమైన అలజడి బిఎస్ఎన్ఎల్‌లో ఏర్పడుతుందనీ తెలియజేస్తున్నాం.

ప్రైవేటు టెలికం కంపెనీల మాదిరిగా బిఎస్ఎన్ఎల్‌ను నడపాలనీ, అందుకోసం నాన్ ఎగ్జిక్యూటివ్‌ల ఉద్యోగభద్రత పై దాడిచేసే బదులు ఇందుకోసం కన్సల్టెంటుల పేరుతో నిధులు తగలేసే బదులు మేనేజ్‌మెంటు ఉద్యోగులతో యూనియన్లతో బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి కోసం తగిన చర్చలు జరపాలి. పరికరాలను తగినంతగా సరఫరా చేయడం, వినియోగదారునికి నాణ్యమైన సేవలు అందించడానికి తగు చర్యలు మేనేజ్‌మెంటు తీసుకోవాలి. నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు మరింతగా సేల్స్, మార్కెటింగు, మరియు వినియోగదారునికి సేవలు అందించాలంటే మేనేజ్‌మెంటు నుండి మరింత చొరవ అవసరం.

కనుక బిఎస్ఎన్ఎల్ పునర్వైభవం కోసం ఉద్యోగులతో నిజాయితీతో కూడిన చర్చలు, వాటి అమలు తప్ప డెలాయిట్ సిఫార్సుల అమలును ఖచ్చితంగా అడ్డుకుంటామనీ, అందుకోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధమనీ హెచ్చరిస్తున్నాం.

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**
**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**

BSNLEU